నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
బుధవారం 25 ఫిబ్రవరి 2026



## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లకు

# జైలు శిక్ష



- జిల్లా పోలీసుల 'గుడ్ ట్రయల్ మానిటరింగ్' వ్యవస్థ విజయం
- ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ముగ్గురు నిందితులకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరంలో నమోదైన ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో, జిల్లా పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు 'గుడ్ ట్రయల్ మానిటరింగ్' వ్యవస్థ ఫలితంగా న్యాయ స్థానం కీలక తీర్పు వెలువరించింది. తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు గౌరవ న్యాయమూర్తి ఏ. నరసింహమూర్తి ముగ్గురు నిందితులకు ఐదు (5) సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు, ఒక్కొక్కరికి రూ. 3,00,000/- (మూడు లక్షల రూపాయలు) జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు (6) నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించవలసి ఉంటుందని ఆదేశించారు. శిక్ష విధించబడిన నిందితులు వివరాలు కొడవాటి కంటి శేఖర్ నాయుడు ఏ రాజా, (40), తండ్రి కె. సుందర రామ నాయుడు, ఎన్.ఆర్. కమ్మ పల్లి గ్రామం పంచాయతీ, తిమ్మరాజుపల్లి పోస్ట్, రామచంద్రాపురం మండలం, తిరు పతి జిల్లా. నక్క గౌతమ్,(37) , తండ్రి ఎన్. చంగల్ రాయులు, కాసింగా గడ్డ, తిరుచానూరు రోడ్, తిరుపతి జిల్లా. రఘు వెంకటేష్ ఏ వెంకీ(35) తండ్రి రఘు, జగ్గా జిమ్ వీధి, మారుతీ నగర్, తిరుపతి, మిగతా 8లో..

## మార్చి 16 నుంచి

# పది పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 31,334 మంది విద్యార్థుల హాజరు
- రెగ్యులర్- 29,165, గత ఏడాది తప్పిన 1178, ఓపెన్ స్కూల్
- 991 మంది విద్యార్థులు జిల్లాలో 179 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు
- సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్‌నెట్, జిరాక్స్ సెంటర్‌లను మూసివేయాలి
- మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి
- అన్ని శాఖల సమన్వయ సమావేశంలో అధికారులకు జిల్లా కలెక్టర్ల ఎస్.వెంకటేశ్వర్ ఆదేశాలు



మాట్లాడుతున్న తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పదోతరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మార్చి 16వ తేదీ నుంచి పది పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షలు అత్యంత ప్రతిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. పదో తరగతి పరీక్షలకు ఎటువంటి లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పదవ పరీక్షలకు సంబంధించి 29,165 మంది రెగ్యులర్ విద్యార్థులు, 1178 మంది గత ఏడాది ఫెయిల్ అయిన విద్యార్థులు, ఓపెన్ స్కూల్ ద్వారా 991 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు. మిగతా 8లో..



## దివ్యాంగులకు శ్రీవారి దర్శనం కల్పించడమే

# ధ్యేయం..

- "నడు నడు నడు వెంకన్న కడకు దివ్యాంగుల దివ్య దర్శనం"
- 40 మంది దివ్యాంగులకు దివ్య దర్శనం.

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలోని దివ్యాంగులకు శ్రీవారి దర్శన భాగ్యం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో వివిధ ప్రాంతాలలో ఉన్న దివ్యాంగులకు శ్రీవారి దర్శనం కల్పించడమే ధ్యేయమని టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్,చుక్కల చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపక అధ్యక్షులు డా. వేణు చుక్కల అన్నారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ అష్టోత్తర శత (108) చుక్కల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గంలోని 40 మంది దివ్యాంగులకు వేంకటేశ్వరుని దివ్య దర్శన భాగ్యం కలిగింది. కుప్పం నియోజకవర్గం పరిధిలోని కుప్పం మున్సిపాలిటీ, రామకుప్పం, శాంతిపురం,గుడుపల్లి మండలాలకు చెందిన దివ్యాంగ భక్తులతో నిర్వహించిన 13వ దివ్యాంగుల దివ్య దర్శనం కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. ఈ యాత్రలో పాల్గొన్న దివ్యాంగ భక్తులు తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య దర్శనం పొందారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో, హైదరాబాద్‌కు చెందిన శ్రీ అష్టోత్తర శత (108) చుక్కల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "నడు నడు నడు వెంకన్న కడకు -- దివ్యాంగుల దివ్య దర్శనం" కార్యక్రమం భాగంగా ఈ యాత్ర నిర్వహించబడింది. ఈ పవిత్ర సేవా కార్యక్రమం ద్వారా జీవితంలో ఎప్పుడూ శ్రీ వారి దర్శనం పొందని 40 మంది దివ్యాంగ భక్తులు, 20 మంది సేవా వాలంటీర్లతో కలిసి ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ 13వ యాత్రతో ఇప్పటివరకు శ్రీ వారి దర్శనం పొందిన దివ్యాంగ భక్తుల సంఖ్య 2,929 నుండి 2,969కు పెరిగింది. ఈ 13వ దివ్యాంగుల దివ్య దర్శనం యాత్రతో, ట్రస్ట్ స్థాపక అధ్యక్షులు డా. వేణు చుక్కల తమ పవిత్ర లక్ష్యమైన 1008 సోపాన పాదయాత్రలలో 382 యాత్రలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శుభ సందర్భంగా, ట్రస్ట్ స్థాపక అధ్యక్షులు డా. వేణు చుక్కల ఆంధ్రప్రదేశ్ మిగతా 8లో..

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో

# దళారులపై ఉక్కు పాదం

ఆలయ అభివృద్ధిలో ఈవో టి.బాపిరెడ్డి క్రియాశీలక పాత్ర

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్,** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు మెచ్చేలా పలు కీలక సంస్కరణలు ఓటి బాపిరెడ్డి తీసుకురావడం జరిగింది. దేవస్థానంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి అటు అభివృద్ధి, హుండీ ఆదాయం గణనీయంగా పెరుగుదలకు అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనత ఈవో టి.బాపిరెడ్డికి దక్కింది. గడిచిన గత ఏడాది ఈయడాది ముక్కంటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించి ప్రోటోకాల్ కన్నా సాధారణ భక్తులకే పెద్దపీట వేసిన ఘనత తీసుకురావడం జరిగింది. జూన్ నెలలో పదవి విరమణ చేయాల్సి ఉంది. నిజాయితీ, నిబద్ధత, కలిగిన ముక్కంటి ఆలయ ఈవో బాపిరెడ్డినీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బదిలీ జరిగింది. ఆలయ ఈవో బాపిరెడ్డి ఆకస్మిక బదిలీపై సర్వత్ర విమర్శలు చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వాస్తవాలు పరిశీలించి సమర్థవంతమైన ఈవో ను కొనసాగించాలని స్థానిక భక్తులు, ప్రజలు కోరుతున్నారు.



# పులికాట్ అంతర్రాష్ట్ర వివాదం పరిష్కారానికి ఎంపీ గురుమూర్తి కృషి

**- జిల్లా కలెక్టరును కలిసి**
**మత్స్యకారుల సమస్యలపై ఎంపీ చర్చలు**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** పులికాట్ సరస్సు అంతర్రాష్ట్ర జల వివాద సమస్య పరిష్కారం కోసం సంబంధిత గ్రామాల మత్స్యకారులు, వారి నాయకులతో కలిసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి జిల్లా కలెక్టర్‌ను కలిశారు. పన్నంగాడు ప్రాంతంలో ఉన్న పులికాట్ సరస్సు పబ్లిక్ మ్యాప్స్ ప్రకారం పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోనే ఉండగా, ఈ ప్రాంతం అంతర్రాష్ట్ర సరిహద్దుకు సుమారు 3.34 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ తమిళనాడు రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు సరిహద్దులు మార్చి చేపల వేట కొనసాగిస్తున్నారని కలెక్టరుకి వివరించారు. ఈ సమస్యపై కూలంకుషంగా చర్చలు జరిపి, మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా కలెక్టరుకు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం తిరువళ్ళూరు జిల్లా కలెక్టరుతో సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. ప్రస్తుతం తమిళనాడులో ఎన్నికల సన్నాహాలు కొనసాగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి కొంత సమయం పడుతుందని, ఆందోళన చెందవద్దని మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. మత్స్యకారులు స్నేహభావంతో ఉంటూ గొడవలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు.. సీఐ



**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా వ్యాప్తంగా 84పరీక్ష కేంద్రాల్లో ఇంటర్మీడియెట్ పరీక్షలు జరుగుతున్నాయి. ఇందులో సూళ్ళూరుపేట నియోజకవర్గంలో మొత్తం7పరీక్ష కేంద్రాలు సూళ్ళూరుపేట పట్టణాల్లో 3 కేంద్రంలో ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతగా జరుగుతున్నాయి. ఉదయం 9 గంటలు దాటితే పరీక్షలకు అనుమతించరని, సరైన సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షల సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. సూళ్ళూరుపేట పట్టణంలో ఎక్కడైనా పరీక్ష కేంద్రం వద్ద ఎటువంటి సంఘటన జరిగినా వెంటనే డయల్ 100, పోలీసు వాట్సప్ 9440796360/ 9440796361 కు సమాచారం తెలపాలని సీఐ ఏం.మురళీకృష్ణ కోరారు.

# విద్యార్థుల్లో చైతన్యం అవసరం..

**జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి**
**అకడమిక్ హైట్స్ స్కూల్ విద్యార్థులకు శక్తి టీం అవగాహన**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక సమాజంలో సైబర్ నేరాలు, చెడు వ్యసనాలు రోజురోజుకి ఎక్కువవుతున్నా యని, ఈ నేపథ్యంలో విద్యార్థులు సన్మార్గం లో నడిచేందుకు వారిలో చైతన్యం అవసర మని సీఐ తమీమ్ అహ్మద్ అన్నారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో చైతన్యం కలిగించేందుకు శక్తి టీం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీలత సూచనల మేరకు మంగళవారం పెరుమాళ్లపల్లి లోని అకాడమిక్ హైట్స్ స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీస్ స్టేషన్ సీఐ తమీమ్ అహ్మద్ పాల్గొని విద్యార్థులకు పలు కీలక అంశాలపై దిశ నిర్దేశం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ వినియోగం, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, ఎమర్జెన్సీ సర్వీస్112, టోల్ ఫ్రీ 1972 నంబర్లను విద్యార్థులకు తెలిపారు. ప్రజల భద్రత బాల బాలికల రక్షణ, సైబర్ నేరాలపై నిరంతరం చైతన్య కార్యక్రమాలు కొనసాగిస్తామ ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ యాజమాన్యం, అధ్యాపకులు సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్యకర్తకు అండగా నిలిచిన తెలుగు తమ్ముళ్లు



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి కిట్టు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన నేపథ్యంలో, పార్టీ నాయకులు ఆయన స్వగ్రామం కట్టకిందపల్లి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. కిట్టు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా గుడిపాల మాజీ ఎంపీపీ దేవపత్ని దీపశ్రీ అనిల్ చౌదరి, ప్రస్తుత ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడమే తెలుగుదేశం పార్టీ సంప్రదాయం అని అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సుధీర్, తెలుగు యువత అధ్యక్షులు చల్లా, తెలుగు యువత మాజీ అధ్యక్షులు ముత్తు శంకర్ చౌదరి, పృధ్వి చౌదరి, దొరబాబు యాదవ్, చందు రెడ్డి, చెన్నుపాటి ధనంజయ నాయుడు, సురేష్, అంభూ, సబీన్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు కిట్టు త్వరగా కోలుకొని మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# నేడు సామాజిక తనిఖీ సమావేశం

**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో నేడు ఉదయం 10 గంటలకు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉప్పేంద్ర తెలిపారు సమావేశమునకు పంచాయతీరాజ్ అటవీశాఖ గృహనిర్మాణ శాఖ పశు సంవర్తక శాఖ ఉపాధిహామీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని తెలిపారు.

# వేతనాలు పెంచేంతవరకు పోరాడుతాం-అంగన్వాడీలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలోని వెదురుకుప్పం మండలానికి చెందిన అంగన్వాడీ ఉద్యోగులు సిఐటియు యూనియన్ అధ్యక్షురాలు విజయ ఆధ్వర్యంలో రెండవ రోజు నిరసన చేపట్టారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షురాలు మాట్లాడుతూ పనికి తగిన వేతనం ఇవ్వాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, వేతనాలు పెంచేంతవరకు పోరాడుతామని, సిఐటియు వర్ధిల్లాలి, ఐసిడిస్ ను బలోపేతం చేయాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు యూనియన్ జిల్లా కోశాధికారిణి విజయ, మండల కోశాధికారిని లక్ష్మీ నరసింహ, సభ్యులు చెంచులక్ష్మి, నీరజ, విశాలాక్షి, ఉమా, జయసుధ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్.. ఈఈ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** నేడు మండల కేంద్రమైన పెళ్లకూరు విద్యుత్ సబ్ స్టేషన్ నందు ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నాయుడుపేట డివిజన్ విద్యుత్ శాఖ ఈఈ వై.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న నాయుడుపేట,ఓజిలి,పెళ్లకూరు సెక్షన్ విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఈ అదాలత్ జరుగుతుందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఇంటర్ పరీక్షల వేళ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపిన ఎంపీపీ



**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండలం బొమ్మసముద్రం జూనియర్ కాలేజీలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడు గోళ్ళ హరిప్రసాద్ చౌదరి కళాశాలను సందర్శించి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులను కలుసుకుని వారికి ఆత్మస్థైర్యం నింపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే భయం, ఒత్తిడిని జయించగలిగితే విజయం సులభంగా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ముందుగా స్పష్టమైన టైమ్ టేబుల్ రూపొందించుకొని క్రమశిక్షణతో చదవాలని సూచించారు. అనంతరం కాలేజీలో పరీక్షల నిర్వహణకు తీసుకున్న ఏర్పాట్లపై ప్రిన్సిపాల్‌తో ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి చర్చించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పరిశుభ్రత, కూర్చోవడానికి సౌకర్యాలు, ప్రశాంత వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పరీక్షల వేళ ప్రజాప్రతినిధులు నేరుగా వచ్చి విద్యార్థులకు ధైర్యం చెప్పడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. ఎంపీపీ గోళ్ళ హరిప్రసాద్ చౌదరి చొరవతో విద్యార్థుల్లో ఉత్సాహం పెరిగిందని తల్లిదండ్రులు తెలిపారు.

# "సంజీవిని హెల్త్ స్క్రీనింగ్" మహోత్తర కార్యక్రమం

**-పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు**




**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ప్రజల కోసం ముందస్తు నిర్ధారణతో ఆరోగ్య భద్రత కల్పించే మహోత్తర కార్యక్రమం "సంజీవిని హెల్త్ స్క్రీనింగ్" అని పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం ఏరియా ఆసుపత్రిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సంజీవిని హెల్త్ స్క్రీనింగ్" కార్యక్రమాన్ని పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకుని నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా స్థానికులకు సమగ్ర వైద్య పరీక్షలు అందించడం అభినందనీయం అన్నారు. ముందస్తు నిర్ధారణతో ఆరోగ్య భద్రత కల్పించే ఈ మహోత్తర కార్యక్రమం మరింత విజయ ఒతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి మరియు నిర్వాహకులకు డాక్టర్ సురేష్ బాబు అభినందనలు తెలిపారు.

# ఇ -కేవైసీ ద్వారా రెవెన్యూ సమస్యలకు పరిష్కారం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఈకేవైసీ ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుం దని వెదురుకుప్పం తహసిల్దారు కే బాబు అన్నారు. మంగళవారం వెదురుకుప్పం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నాగరాణి అధ్యక్షతనమండల సర్వసభ్య సమా వేశం జరిగింది. సమావేశంలో తహసిల్దారు బాబు మాట్లాడుతూ మండలంలో భూ సమస్య లు అధికంగా ఉన్నాయని, వీటి పరిష్కారానికి ఇ-కేవైసీ ద్వారా రైతుల సమక్షంలోనే భూ సమస్యలను పరిష్కరించవచ్చున్నారు. ఇ -కేవైసీ చేసుకున్న రైతులు రీ సర్వే కు సహకరించి తమ భూములను కాపాడుకోవాలని కోరారు. అనంతరం గ్రామకంతం భూములకు సంబంధించి సర్టిఫికెట్లు ఇప్పించాలని సభ్యులు కోరగా, గ్రామ కంతం భూములకు జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ అనుమతులు నిలుపుదల చేశారని, వీటిలో అవతవకలకు ఆస్కారం ఉండడంతో జిల్లా కలెక్టర్ నిలుపుదల చేసినట్లు సభకు తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే సర్టిఫికెట్లను జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. బొమ్మేపల్లి ఎంపీటీసీ సభ్యుడు కొత్తపల్లి భాస్కర్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను అధికారులు ఆహ్వానించడం లేదని, ప్రజల ఓట్లతో గెలుపొందిన తమను గుర్తించడం లేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. చవటగుంట సింగిల్ విండో అధ్యక్షుడు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృత నిశ్చయం తో ఉన్నారని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. వివిధ సంబంధిత శాఖల అధికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సభకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, ఎంపీడీవో పురుషోత్తం, తహసిల్దారు బాబు, ఎస్సై నవీన్ బాబు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎంని కలిసిన వెంకటగిరి ఎమ్మెల్యే

**వెంకటగిరి, మేజర్ న్యూస్:** వెంకటగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నేడు శాసనసభ విరామ సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని కలిశారు. వెంకటగిరి నియోజకవర్గ సమస్యలు ఆయనకి వివరించారు. విజ్ఞపణలు అందుకున్న పవన్ కళ్యాణ్ పరిశీలించి తన వంతు కృషి వెంకటగిరి కోసం చేస్తాను అని హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ శాసనసభ లో వెంకటగిరి నియోజకవర్గం సమస్యల పై గళం వినిపిస్తున్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే.. ధ్యేయం

**కుప్పం,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని లక్ష్మీపురం టీడీపీ నాయకులు లోకేష్, హరి లు అన్నారు. మంగళవారం వారు టీడీపీ నాయకులతో కలిసి లక్ష్మీపురం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలసి ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు కృషి చేస్తున్నారని ప్రభుత్వ పథకాలు అందడంలో ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలియజేశారు.నిజమైన అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించడమే తమ టిడిపి నాయకుల ధ్యేయం ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లోకేష్, హరి, గౌరప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి పూట హైవేలపై "స్టాప్ అండ్ వాష్" ప్రత్యేక తనిఖీలు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు రాత్రి పూట హైవే రహదారులపై ప్రత్యేక "స్టాప్ అండ్ వాష్ " కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా హైవేలపై ప్రయాణిస్తున్న వాహనాలను ఆపి, డ్రైవర్ల పత్రాలను పరిశీలించడం, మద్యం తాగి వాహనాలు నడుపుతున్నారా అన్న దానిపై బ్రెతలైజర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. అతివేగం, ఓవర్‌లోడింగ్, అలసటతో డ్రైవింగ్, హెల్మెట్/సీటుబెల్ట్ వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో ట్రక్కులు, ప్రైవేట్ బస్సులు, కార్లు తదితర వాహనాలపై సోదాలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రమాదాలకు దారితీసే బ్లాక్ స్పాట్ల వద్ద పోలీసు సిబ్బంది మోహరించి అప్రమత్తంగా పర్యవేక్షణ చేపట్టారు. డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ, అలసటగా ఉన్న వారు విశ్రాంతి తీసుకుని ప్రయాణం కొనసాగించాలని సూచించారు. వాహనాల్లో రిఫ్లెక్టర్లు, లైట్లు సక్రమంగా పనిచేస్తున్నాయా అన్న దానిపై కూడా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొని హైవేలపై విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టే దిశగా ఇటువంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీస్ శాఖ స్పష్టం చేసింది.ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేశారు.




# ప్రారంభమైన ఇంటర్ సెకండియర్ పరీక్షలు

- 84 పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్ష
- తొలిరోజు పరీక్షకు 450మంది విద్యార్థులు గైర్హాజరు
- నేడు ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్ష మంగళవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 84 పరీక్ష కేంద్రాలలో జరిగిన పరీక్షకు 29,152 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలను హాజరైన విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో అవసరమైన తాగునీటి వసతి, పోలీసులు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాలతో పరిరక్షణతో పాటు విద్యార్థులకు రవాణా బస్సు సౌకర్యాన్ని కల్పించారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2 పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు 29,602మంది హాజరుకావాల్సి ఉండగా, 29,152 మంది పరీక్షకు హాజరయ్యారు, కాగా 450మంది పరీక్షకు






గైర్హాజరయ్యారని ఆర్ఐఓ జి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన పర్యవేక్షణలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలుగా ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేపట్టి పకడ్బందీగా పరీక్షలు నిర్వహణకు తోడ్పడ్డారు. ఉదయం పరీక్ష కేంద్రం వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్లో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలను ఆయా స్టేషన్ పరిధిలోని పరీక్ష కేంద్రాలకు కస్టోడియన్ సమీక్షంలో పరీక్ష కేంద్రాలకు తరలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్ ఐ ఓ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు ఇబ్బంది కలిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

**నేడు ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష**

**ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పేపర్-2**

బుధవారం జరుగుతుంది. దీనికోసం జిల్లా ఉత్తమ 84 పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## కమిషనర్ మౌర్యకు మున్సిపల్ ఇంజనీరింగ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు వినతి

**- జీవో నెంబర్ 124ను అమలు చేసి వర్గీకరణ చేయండి**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి టౌన్ ....తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ లో జీవో నెంబర్ 124 అమలు చేయాలని కమిషనర్ మౌర్య, ఇంజనీరింగ్ సూపర్డెంట్ శ్యాంసుందర్ కు మంగళవారం తిరుపతి ఇంజనీరింగ్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి అధ్యక్షులు షేక్ కరిముల్లా వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఔట్సోర్సింగ్, నాన్ పీహెచ్ సి కార్మికు లు విధులు నిర్వహిస్తున్నారు స్కిల్, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులుగా వర్గీకరణ చేయాలని కోరారు. రాష్ట్రంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తే కార్మికులు వివిధ రకాలవి విభాగాల్లో పనిచేస్తున్నారని, గతంలో జారీ చేసిన జీవో నెంబర్ 30 వల్ల వర్గీకరణ వల్ల స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు. ఈ అన్యాయం జరిగిన కార్మికులకు వర్గీకరణ సవరించాలని కోరారు. కమిషనర్ మౌర్య స్పందించి ఇంజనీరింగ్ కార్మికులకు జరిగిన వర్గీకరణలో జరిగిన అన్యాయాన్ని సవరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి దేవేంద్ర తో పాటు సభ్యులు రేవతి గోపి నాగరత్నం మనీ తదితరులు పాల్గొన్నారు.



# రేణిగుంటలో ఇంటి దొంగతనాలకు చెక్

**- నిందితుడి అరెస్ట్, రూ.14 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం**



**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట పట్టణ పరిధిలో ఇటీవల చోటు చేసుకున్న ఇంటి దొంగతనం కేసును రేణిగుంట పట్టణ పోలీసులు విజయవంతంగా ఛేదించారు మంగళవారం రేణిగుంట పట్టణ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం లో డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ.14 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. రేణిగుంట రైల్వే స్టేషన్ పరిధిలోని వేణుగోపాలపురం క్రాస్ వద్ద రేణిగుంట సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో ఎస్ఐ ధర్మరెడ్డి, సిబ్బందితో కలిసి నిందితుడిని పట్టుకున్నారుపోలీసుల వివరాల ప్రకారం, రేణిగుంట పట్టణ పరిధిలోని ఓ ఇంట్లో బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయిబాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం



భించారు. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలన, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారంతో నిందితుడిని గుర్తించారన్నారు.డీఎస్పీ శ్రీనివాసరావు వివరాలు వెల్లడిస్తూ, నిందితుడు ప్రభాకర్ (వయసు 32), తమిళనాడు రాష్ట్రం తిరువల్లూరు జిల్లా వాసిగా గుర్తించామని తెలిపారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 97 గ్రాముల బంగారు ఆభరణాలు, 110 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారువీటి విలువ సుమారు రూ.14 లక్షలుగా అంచనా వేశారు. నిందితుడు ప్రభా కర్‌పై ఇప్పటికే పలు దొంగతనాల కేసులు నమోదై ఉండగా, జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన అనంతరం మళ్లీ నేరాలకు పాల్పడు తున్నాడని పోలీసులు వెల్లడించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ మనోహర చారి పర్యవేక్షణలో డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందంగా ఏర్పాటు చేసి రేణిగుంట పట్టణ పోలీసులు చాకచక్యంగా నిందితుడిని అరెస్ట్ చేశారు. ప్రజలు పోలీసు శాఖ అందిస్తున్న ఎల్. హెచ్. యం. ఎస్ యాప్ ద్వారా సేవలను వినియోగించుకోవాలని సూచించారు.



## వివిధ విభాగాల పని తీరుపై

# టీటీడీ అదనపు ఈఓ సమీక్ష

**తిరుమల మేజర్ న్యూస్:** టీటీడీలోని వివిధ విభాగాల్లో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన స్క్రాప్ తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు.తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో గల సుధర్మ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన వివిధ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీటీడీలోని అన్ని విభాగాల్లో ఉన్న స్క్రాప్ ను గుర్తించి 15 రోజుల్లో రిపోర్ట్ అందించాలని అధికారులను ఆదేశించారు. ఆరు నెలలకు ఒకసారి ప్రతి విభాగంలో స్క్రాప్ తొలగింపునకు షెడ్యూల్ రూపొందించాలన్నారు. వేలం ద్వారా ఆ స్క్రాప్ ను ఎప్పటికప్పుడు విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఫీడ్ బ్యాక్ వ్యవస్థ అద్భుత ఫలితాలు ఇస్తోందని, దీనిని ఇదేవిధంగా కొనసాగించాలని చెప్పారు. భక్తుల నుండి సేకరించిన అభిప్రాయాలతో తిరుమలలో ప్రజా రవాణా, అన్న ప్రసాదం, పారిశుద్ధ్య సేవలు విశేషంగా మెరుగయ్యాయని తెలిపారు.ఇదే స్ఫూర్తితో ఎఫ్ఎంఎస్, కళ్యాణకట్ట, లగేజ్ సెంటర్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు.భక్తులు విరాళాలు అందించేందుకు వీలుగా తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రిలో కూడా కియోస్క్ యంత్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయన పలు ఇంజినీరింగ్ పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సమావేశంలో సిఈ సత్య నారాయణ, ఇతర విభాగాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.







# జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్

**– ప్రజల్లో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు**

**– తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడం మరియు చట్టాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లలో, సెంటర్లలో, మార్కెట్ ప్రాంతాల్లో, వాహనదారులు, వ్యాపారస్తులతో పోలీసులు నేరుగా మమేకమై రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగించడం, అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం వంటి అంశాలపై ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు.

అదేవిధంగా సైబర్ నేరాల పెరుగుదల దృష్ట్యా, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, ఓటీపీ మోసాలు, బ్యాంక్ వివరాల దుర్వినియోగం వంటి విషయాలపై ప్రజలకు జాగ్రత్తలు వివరించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారం ఎవరికీ పంచుకోవద్దని, ఏదైనా మోసం జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.నిషేధిత మాదక ద్రవ్యాల వినియోగం, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై చట్టపరమైన కఠిన నిబంధనలను వివరించి, వాటి విక్రయం, రవాణా, వినియోగం చట్టరీత్యా శిక్షార్హమని తెలియజేశారు. యువత వ్యాపారస్తులు ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి, నిషేధిత పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత అవసరమని జిల్లా పోలీస్ శాఖ పునరుద్ఘాటించింది.











# విద్యార్థుల్లో చైతన్యం : శక్తి టీమ్ విస్తృత అవగాహన కార్యక్రమాలు

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీలత సూచనలతో, శక్తి టీమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం తిరుపతి నగరంలోని పెరుమాళ్లపల్లి రోడ్ వద్ద ఉన్న అకాడమిక్ హైట్స్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ తమీమ్ అహ్మద్ పాల్గొని విద్యార్థులకు పలు కీలక అంశాలపై మార్గనిర్దేశం చేశారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణ, చదువు ప్రాముఖ్యత, మంచి స్నేహబంధాల అవసరం, ఆరోగ్యం సమతుల్య పోషణ గురించి వివరణ ఇచ్చారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే విధానం, వాటికి సంబంధించిన కేస్ స్టడీస్ ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించారు. చదువు ద్వారా వ్యక్తిగత స్థాయిని ఎలా పెంపొందించుకోవాలో, మన ప్రవర్తన ఇతరులకు ఆదర్శంగా ఉండాలని, తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయకూడదని విద్యార్థులకు సూచించారు. అలాగే చిన్న చిన్న విషయాలకు గొడవలకు దిగకూడదని, ఉద్యోగాల కోసం ప్రయత్నించే సమయంలో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా జరుగుతున్న మోసాలు, "డిజిటల్ అరెస్ట్" వంటి సైబర్ నేరాల గురించి వివరించారు. ఆధునిక ఏ వన్ టెక్నాలజీ దుర్వినియోగం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.అవసరానికి తీసుకునే లోన్ యాప్‌ల ద్వారా జరిగే ఆర్థిక నేరాలు, బాలల అపహరణ, డ్రగ్స్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక దాడుల వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శక్తి యాప్ వినియోగ విధానం, అత్యవసర పరిస్థితుల్లో 1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్), 112 (ఎమర్జెన్సీ సర్వీస్), 1972 వంటి టోల్ ఫ్రీ నెంబర్ల ఉపయోగం గురించి విద్యార్థులకు తెలియజేశారు.జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, ముఖ్యంగా బాలబాలికల రక్షణ సైబర్ నేరాల నివారణ కోసం నిరంతరం చైతన్య కార్యక్రమాలు కొనసాగిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్'.. 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మక కార్యక్రమం

## నాయుడుపేటలో చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పిలుపు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు "మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్" అనే నినాదంతో 'ఉద్యమ క్రియాశీలక సభ్యత్వ నమోదు' కార్యక్రమం ప్రారంభం కానుంది. నాయుడుపేటలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, ఏఎన్సీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఈ వివరాలను వెల్లడించారు. మూడు విభాగాలుగా సభ్యత్వం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ మూడు ముఖ్య విభాగాలుగా విభజించినట్లు ప్రవీణ్ తెలిపారు: పార్టీ ఆశయాలు నచ్చి చేరే ప్రతి ఒక్కరూ ఉద్యమకారులు. ప్రజలను ప్రభావితం చేసి పార్టీలోకి తీసుకువచ్చే వారు కార్యసాధకులు. ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా, దూరం నుండి పార్టీకి సహకరించే వారు.




**కార్యకర్తలకు కొండంత అండ – రూ.5 లక్షల భీమా!**

పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఏదైనా ఆపద సంభవిస్తే, వారి కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే సదరు సభ్యుని కుటుంబానికి 5 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గానీ, నామినేటెడ్ పదవుల్లో గానీ ఈ 'ఉద్యమీ' సభ్యత్వం పొందిన వారికే ప్రాధాన్యత ఉంటుందని, ప్రతి సామాన్యుడు నాయకుడిగా ఎదిగేందుకు ఇది ఒక గొప్ప అవకాశమని ఆయన పేర్కొన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పర్యవేక్షణలో ఈ నెల 26వ తేదీ నుండి సూళ్లూరుపేట నియోజకవర్గవ్యాప్తంగా ఈ కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు తీగల చంద్రశేఖర్, సురేష్ నాయుడు, మోహన్ అట్ల, కృష్ణారావు, శేఖర్ గిండి తదితరులు పాల్గొన్నారు.

# జంప్ రోప్ లో ఛాంపియన్ షిప్ కైవసం

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : కావలిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆరవ సీనియర్ సబ్ జూనియర్ జంప్ రోప్ ఛాంపియన్షిప్ పోటీలలో తిరుపతి జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ఛాంపియన్షిప్ కైవసం చేసుకుంది. మంగళం ట్రెండ్స్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు 23 పథకాలు సాధించి ఛాంపియన్షిప్ తో పాటు జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారు. రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించిన బాలబాలికులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి అభినందించారు. ఇంతటి విజయానికి కృషిచేసిన పీడీలు సాంబశివరావు, సురేష్, రూపలత ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ జాతీయస్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు కేశవ నాయుడు, ఉపాధ్యాయులు రాజశేఖర్, రామచంద్ర, సుభాష్ చంద్రదాస్, శ్రీధర్, రమణయ్య, విశ్వనాథ శెట్టి పాల్గొన్నారు.





## జిల్లాస్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలు



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శాప్ లీగ్ జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలు నిర్వహించారు. శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మంగళవారం జరిగిన ఈ పోటీలను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్ శశిధర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల ద్వారా జిల్లాస్థాయి ప్రతిభావంతులైన క్రీడాకారుల గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు లక్ష్యంగా పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలతో యువతలో క్రీడా ఉత్సాహాన్ని పెంచుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ టోర్నమెంట్లో వందమంది బాలబాలికలు, శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో క్రీడాకారులతో పాటు తల్లిదండ్రులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## మార్చి 5న టీటీడీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రత్యేక సమావేశం

**తిరుపతి, మేజర్ న్యూస్:** మార్చి ఐదవ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు టీటీడీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం టీటీడీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరుగునని టీటీడీ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో బైలా సవరణ పై చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడంతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ఈనెల 19 నిన్న జరిగిన కార్యవర్గ సమావేశంలో తీసుకున్న పనులు నిర్ణయాలను అమలు చేయడం, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక, ఇతర కార్యక్రమాలపై చర్చించి ముందుకు వెళ్లనున్నట్లు ప్రభాకర్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. కావున మార్చి 5వ తేదీ జరగబోయే ప్రత్యేక సర్వసభ్య సమావేశానికి అందరూ హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## నులిపురుగు దినోత్సవం

**గుడిపాల, మేజర్ న్యూస్:** మండల స్థాయిలో ఉన్న అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ నులిపురుగు దినోత్సవం సందర్భంగా 'మాప్అప్ డే' కార్యక్రమాన్ని మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. గత నెల 17వ తేదీన నిర్వహించిన నులిపురుగు నివారణ కార్యక్రమంలో మాత్రలు మింగని పిల్లలు, అనారోగ్య కారణాల వల్ల మందులు తీసుకోలేని పిల్లలు, ఆ రోజు పాఠశాలకు హాజరుకాని పిల్లలను గుర్తించి, ఈరోజు భోజనం అనంతరం ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. పిల్లల్లో నులిపురుగు వ్యాధి వల్ల కలిగే రక్తహీనత, బలహీనత, పోషక లోపాలను నివారించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని వైద్యాధికారులు తెలిపారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర మహేష్, సూర్యనారాయణ, విజయ, చంద్రశేఖర్, ప్రసన్న శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## దంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించండి : డాక్టర్ సునీత



**రామచంద్రపురం, మేజర్న్యూస్ :** దంత సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ సునీత అన్నారు మంగళవారం వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో హరిప్రియ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. పరిసర గ్రామాలను వచ్చిన 120 మంది కి దంతపరిచిన నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకర మైన దంతాలకు వైద్యుల సూచనలు సలహాలు పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శరవన్ కుమార్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమి సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చదల గ్రామం నందు మంగళవారం ఏర్పాటుచేసిన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జనసైనికుల కు ,వీర మహిళలకు అండగా నిలిచేందుకు వారి జీవితాలకు, కుటుంబాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యం తో జనసేన అధినేత, ఉప ముఖ్య మంత్రి పవణ్ కళ్యాణ్ ప్రతిష్టత్మాకంగా చేపట్టిన మహోత్తర కార్యక్రమం ఉద్యమి సభ్యత్వ కార్యక్రమము అన్నారు. పార్టీలో సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు, వారి కుటుంబం నకు పార్టీ అండగా ఉన్నటుందని, సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం సంభవించిన వెంటనే ఐదు లక్షల వరకు వారి కి ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు.పుంగనూరు నియోజకవర్గం లో జనసేన నాయకులు, కార్యకర్తల సహకారంతో ఇరవైవేల ఉద్యమి సభ్యత్వాలు నమోదు చేపిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ మై ఫోర్స్ మహేష్, చిన్న, భీమ గాని పల్లి జనార్ధన్ రాయల్, పాములహరి, హరి నాయక్ బాలాజీ నాయక్ పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**తడ, మేజర్న్యూస్:** మండలంలోని భారత్ పెట్రోల్ బంకు వద్ద విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. తడ పోలీసుల వివరాలు మేరకు తడ భారత్ పెట్రోల్ బంకు వద్ద నెల్లూరుకు చెందిన వెంకట సాయి (37) అనే వ్యక్తి కరెంటు పని చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం బుధవారం బంధువులు అప్పగించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## దేశాభివృద్ధిలో బిజినెస్ ట్రేడ్ కీలకం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దేశ అభివృద్ధికి బిజినెస్ ట్రేడ్ ప్రధాన ఆయుధమని ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఏపీ కోఆర్డినేటర్, ఆర్కే విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.జెకాం ఎల్ తిరుపతి 2.0 మంగళవారం ఓ ప్రైవేట్ హోటల్లో జరిగిన కార్యక్రమానికి జెకాం చైర్మన్ గుంటి రాజశేఖర్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. బిజినెస్ లో ప్లానింగ్ స్పష్టమైన లక్ష్యాలను ఎంచుకొని, ఆ లక్ష్యాలను సాధించేందుకు సరైన మార్గాలను రూపొందించుకోవాలన్నారు. వ్యాపారంలో ఇంక్రిమెంట్ ఎలా సాధించాలి సక్సెస్ వైపు ఎలా అడుగులు వేయాలి అనేది ప్రతి వ్యక్తి తెలుసుకోవాలన్నారు. స్కిల్ అంటే ఏంటి వాటిని ఎలా అభివృద్ధి చేసుకోవాలి ప్లానింగ్ ఎలా వినియోగించాలి, పరిస్థితులకు అనుగుణంగా పనిచేయాలి అనే విషయాలను తెలియజేశారు. కుటుంబ స్థాయిలోనే అభివృద్ధి ఆలోచనలు ప్రారంభం అవ్వాలని ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడితేనే దేశం బాగుపడుతుందని ఆయన సూచించారు. జెకాం చైర్మన్ గుంటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నగరంలోని వివిధ రకాల వ్యాపారాలకు చెందిన ప్రముఖులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజా రెడ్డి, సెక్రటరీ ఉమామహేశ్వర్, ట్రెజరర్ పురుషోత్తం రెడ్డి, పిరమిడ్ రమేష్ పాల్గొన్నారు.

## చుక్కల నిడిగల్లు శివాలయానికి రూ.20 లక్షల మంజూరు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండలంలోని చుక్కల నిడిగల్లు పంచాయితీ చుక్కల నిడిగల్లు ఎస్టి కాలనీ శివాలయంనకు 20 లక్షలు శ్రీవాణి ట్రస్టు నిధులతో మంజూరయ్యాయి. ఈనెల 26 తేదీ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆయన అధ్యక్షతన నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరయ్యాయని కమిటీ సభ్యులు వెల్లడించారు. చుక్కల నిడిగల్లు ఎస్టి కాలనీలో బోడి దేవాలయం చుక్కలు నిడిగల్లు చెరువు వద్ద వెలిసిన స్వర్ణముఖి నది విశ్వరుడు లింగం 500 సంవత్సరాలు పైబడి ఉన్న ఆలయంలో ఇటీవల 30 సంవత్సరాల ముందు నిధులు కోసం ఎవరో దొంగలు స్వామివారిని పక్కకు వాల్చి బంగారు ఉంటాయని అప్పటినుంచి శివుడికి నీడ లేకపోవడం వలన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే సహాయంతో నిధులు మంజూరు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో మా శివాలయం పరిస్థితి విన్నవించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సహకారంతో ఈ ఆలయ పుణ్య నిర్మాణం ప్రారంభిస్తున్నాం. తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఏసి రామకృష్ణ చుక్కల నిడిగల్లు భక్తులు ప్రజలు శ్రీకాళహస్తి దేవస్థానం అయ్యవారు శివప్రసాద్ శర్మ బాలాలయం చేసి శివయ్యను ఏర్పాట్లు చేశాము. శివుడిని తొలగించి గుడి నిర్మాణం పూర్తయిన తర్వాత మళ్లీ శివయ్య అక్కడే ప్రతిష్టిస్తాం అని తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**తొట్టంబేడు, మేజర్న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డీ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తొట్టంబేడు మండలంలో బాధిత కుటుంబాలకు సీఎంసహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని మంగళవారం నేరుగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు. తొట్టంబేడు మండలం 19 మంది లబ్ధిదారులకు సంబంధించి మొత్తం రూ. 12,29,918 రూపాయలు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు రావెళ్ల మునిరాజా నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# జే ఏ సీ చైర్మన్‌గా కెవి. రాఘవులు నియామకం

**చిత్తూరు ప్రతినిధి మేజర్న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయ, ఆర్టీసీ, గ్రామ సచివాలయ ఇతర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం మంగళవారం స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జేఏసీ చైర్మన్ గా కె.వి రాఘవులు, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, కోచ్ చైర్మన్ మదనమోహన్ రెడ్డి, ఉపేంద్ర, రెడ్డప్ప నాయుడు, జగదీష్ వైస్ చైర్మన్ శశిధర్, ఆదాం, రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. కోశాధికారిగా బాలసుబ్రమణ్యం, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రదీప్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా రేణుక, ప్రసాద్, తాతయ్య వినోద్ కుమార్లు ఎంపికయ్యారు. వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ, త్యాగరాణి, సహకార శాఖ, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు గా పదిమందిని ఎన్నుకున్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జీ.వి. రమణ, మనిగండన్, జిల్లా కార్యదర్శి కె. రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల సభ్యులు సిపిఎస్ నాయకులు సమీర్,భాష పెన్షనర్లు పాల్గొన్నారు.




## కొత్తతరం కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా సొనాటా..

**తిరుపతి, మేజర్ న్యూస్ :** ఆత్మవిశ్వాసం సంప్రదాయాలను సవాలు చేయడానికి వెనుకాడని కొత్త తరం వినియోగదారుల అభివృద్ధిలకు అనుగుణంగా ఉండటానికి సొనాటా అభివృద్ధి చెందుతుందని మార్కెటింగ్ ఆఫీసర్ రంజిని కృష్ణస్వామి చెప్పారు. మంగళవారం తిరుపతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలువ ఆధారిత ఫ్యాషన్ వాచ్ బ్రాండ్ గా మా వ్యూహం ఔచిత్యం అవకాశాలు ఆకాంక్షపై ఆధారపడి ఉంటుందన్నారు. అభివృద్ధి చెందుతున్న సాధకుల సాంస్కృతిక ప్రేరణలను ప్రతిబింబించడమే కాకుండా వారి ప్రయాణాలకు వీలు కల్పించే బ్రాండ్లు నిర్మించడం వినియోగదారుల వృద్ధికి సొనాటాను విశ్వసినీయమైన సమకాలిన ఎంపిక ఉంచడం మేము దృష్టి సారించామన్నారు. వాచ్ అవుట్ ఫర్ అనే యువభారత యొక్క లయకు అనుగుణంగా కదిలే బ్రాండ్ గా సొనాటా యొక్క తదుపరి అధ్యాయాన్ని సూచిస్తుందని చెప్పారు. తమ సొంత నిబంధనల ప్రకారం తమకంటూ ఒక స్థానాన్ని ఏర్పరుచుకునే ప్రశంసలతో కాకుండా వ్యక్తిగత మైలురాళ్లతో పురోగతిని కొలిచే ఒక తరాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. సొనాటా గడియారం నిర్ణయాలు తీసుకునే మార్పులు జరిగే క్షణాలలో తోడుగా ఉండే ఒక స్థిరమైన సచరునిగా మారుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ సొంత కళలు పోరాటాలు మల్లు రాళ్ళను అన్వేషిస్తుంటారని కృష్ణస్వామి చెప్పారు.

## గేటు వసూలు పేరుతో లారీ డ్రైవర్ పై దాడి

**– పట్టణ తెలుగు తమ్ముడు పేరుతో బెదిరింపులు**



**రేణిగుంట మేజర్ న్యూస్:** పంచాయతీ గేట్ వసూలు పేరుతో గుత్తేదారి సిబ్బంది లారీ డ్రైవర్ పై దాడి చేసిన ఘటన రేణిగుంట పంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు పంచాయితీ గేట్ వసూల్ పేర్లతో నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తూ తక్కువ రసీదు ఇస్తూ అధిక మొత్తంలో వసూలు పాల్పడుతున్న గెట్ సిబ్బంది ఆగడాలని ప్రశ్నించిన లారీ డ్రైవర్ పై ముకుముడిగా దాడికి పాల్పడ్డారు అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. తనపై జరిగిన దాడికి విషయంలో పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితుడిని పట్టణ నాయకుడు పేరుతో బెదిరింపులకు పాల్పడి నీవల్ల ఏమవుతుందో చేసుకో అంటూ తీవ్ర బెదిరింపులు పాల్పడ్డారని బాధితుడు తనుగోడును మీడియాతో వటటల్లబుచ్చుకున్నాడు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం సాంస్కృతిక కార్యక్రమాలలో చాగంటి ప్రవచనాలు



**– ఈవో టి బాపిరెడ్డి,**
**చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్**

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ , శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సోమవారం రాత్రి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు మాతృమూర్తి బృందమ్మ, సతీమణి రిషితమ్మ, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు మాతృమూర్తి బృందమ్మ, సతీమణి రిషితమ్మ, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఆలయ వేద పండితులు, అర్చకులు, అధికారులు, సిబ్బంది, శ్రీకాళహస్తి పుర ప్రజలు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం ఆలయ వేద పండితులు, అర్చకులు, అధికారులు, సిబ్బంది, శ్రీకాళహస్తి పుర ప్రజలు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు



**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు పలు అంగన్వాడీ కేంద్రాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పలమనేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం. ఉమారాణి పేర్కొన్నారు. పలమనేరు ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్త పోస్టులు 2 అంగన్వాడి సహాయకురాలు పోస్టులు 58 ఉన్నాయి. ఈ పోస్టులకు అర్హత పదవ తరగతి పాస్ ఉండాలి. స్థిర నివాసురాలుగా ఉండాలి. దరఖాస్తులు చివరి తేదీ 7-3-26 మరిన్ని వివరాల కోసం కార్యాలయం లో సంప్రదించాలి.

## రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



**– గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టేటి మనోజ్ కుమార్**
**–ఏకగ్రీవంగా ఎన్నికైన నాయుడుపేట మండల జేఏసీ**
**–నాయుడుపేట మండల రెవిన్యూ జేఏసీ ఎన్నికచైర్మన్‌గా**
**కె. సుబ్బయ్య ఏకగ్రీవ ఎన్నిక**

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవిన్యూ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు, మండల ఎన్నికల నోటిఫికేషన్‌లో భాగంగా మంగళవారం తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట డివిజన్ పరిధిలోని నాయుడుపేట మండల రెవిన్యూ జేఏసీ నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టేటి మనోజ్ కుమార్, గూడూరు మండల అధ్యక్షుడు గిద్దలూరు రమణయ్యల పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఎన్నికల అధికారిగా భూదనం రమేష్, సహాయ అధికారిగా కె. చంద్రశేఖర్ వ్యవహరించారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులుగ్రామ సర్వేయర్లు , గ్రామ రెవిన్యూ సహాయకులు ఈ ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.మొత్తం 12 మంది సభ్యులతో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జేఏసీ సభ్యులు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. రెవిన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఏవైనా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, రాష్ట్ర జేఏసీ ఇచ్చే ప్రతి పిలుపును, కార్యాచరణను మండల స్థాయిలో విజయవంతంగా అమలుచేస్తామని వారుస్పష్టం చేశారు. నూతన కార్యవర్గసభ్యులు: చైర్మన్,కె.సుబ్బయ్య,కో-చైర్మన్ ,మురళీధర్,కన్వీనర్: ఎస్. పోలయ్య,జనరల్ సెక్రటరీ: జి. రాజా, ట్రెజరర్: ఏ. హరిబాబు,వైస్ చైర్మన్లు: జి. అనిత, బి. దివ్య భారతి, యం. మునుస్వామి, కె. చందు నాగార్జున జాయింట్ సెక్రటరీలు: వై. పూర్ణ చంద్ర, ఏ. మునిరాజా, సి. హెచ్. లహరీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## చెస్ ఆట వల్ల పిల్లలలో ప్రశాంతతతో పాటు ఏకాగ్రత అలవడుతోంది

**– ఈస్ట్ సీఐ శ్రీనివాసులు**



**తిరుపతి, మేజర్ న్యూస్ :** చెస్ ఆట ఆడటం వల్ల పిల్లలలో సృజనాత్మకత, ఏకాగ్రతతో పాటు ప్రశాంతత అలవాటుతోందని ఈస్ట్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కరకంబాడి రోడ్డులోని చెస్ క్లబ్ లో చెక్ ఎం 8 టోర్నమెంట్ ను సీఐ శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ కు ఐదు సంవత్సరాలు ఏడు సంవత్సరాలు 9 సంవత్సరాలు 11 సంవత్సరాల విభాగాలలో క్రీడాకారులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన సుమారు 100 మంది దాకా పోటీపడ్డారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చిన్నప్పటినుంచి పిల్లలు ఏదో ఒక క్రీడను అలవాటు చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, అప్పుడే విద్యార్థులలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత అలబడుతుందని పేర్కొన్నారు. క్రీడలతో పాటు చదువు పట్ల ఆసక్తి కనబరుస్తారని చెప్పారు. అనంతరం తిరుపతి జిల్లా చెస్ క్లబ్ డైరెక్టర్ ఏ గిరీష్ కుమార్ మాట్లాడుతూ చెస్ క్రీడ పట్ల రోజురోజుకు పిల్లలు ఆసక్తి కనబరుస్తున్నారని, జిల్లా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించి జిల్లాకు రాష్ట్రానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. హెడ్ కోచ్ ఇంజం శివకేశవులు నేతృత్వంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు చేస్తూ పోటీలలో వ్యక్తులకు పైఎత్తులు వేస్తూ ఆటలో ఏకాగ్రత కనబరుస్తూ విజయ కేతనం ఎగురవేశారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటో లను అందజేశారు.

**అండర్ ఐదు సంవత్సరాల విభాగంలో...**

ఏ ఆకృతి ధాత్రి విభా నందకిషోర్ మీనాక్షి, యాషిత్ విజేతలుగా నిలిచారు. అండర్ సెవెన్ విభాగంలో ఆర్.శ్రీవత్సవ రెడ్డి, ఆర్ రోహిత్ శ రెడ్డి, ప్రజ్ఞాన్ రెడ్డి, విదుర్ అనిమిని, పి రెడ్డి యశ్విన్ చౌదరి, విరాజ్ కృష్ణ లు విజేతలుగా నిలిచారు. అండర్ నైన్ విభాగంలో యువన్ శంకర్ రెడ్డి పి సాయి ధనుష్ కృష్ణ వేలూరు లిఖిత్ ఆర్ సంజయ్ ఎం జయ ఆదిత్యలు విజేతలుగా నిలిచారు. అండర్ 11 విభాగంలో అయాన్ వివన్ కుమార్ మోక్షిత్ అరో సన్విత రెడ్డి ఆర్వి జోషిత్ అమరత్య మని మోహన్ లు, అండర్ 13 విభాగంలో చిత్రేష్ కుమార్ రెడ్డి, గౌతమ్ హరితేష్ చక్రేశ్ శైలేష్ ఆర్తి లు విజేతలుగా నిలచారు. సీనియర్ హెడ్ కోచ్ ఇంజన్ శివకేశవులు పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి.



## ఆక్రమణకు గురవుతున్న గిరిజన కాలనీ

**ఓజిలి, మేజర్ న్యూస్:** మండలంలోని కర్ర బల్లవలు గిరిజన కాలనీలో కొందరు బయట వ్యక్తులు భూములు ఆక్రమించి ఫెన్సింగ్ వేస్తున్నారని గ్రామస్తులు మంగళవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. తమ గ్రామాన్ని డీఐజీ గోపీనాథ్ జెట్టి దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తుంటే, కొందరు బయట వ్యక్తులు దానిని ఆక్రమిస్తున్నారని ఇకనైనా మండలాధికారులు స్పందించి భూ ఆక్రమణ జరగకుండా చూడాలని గిరిజనులు వేడుకుంటున్నా రు.అమాయక గిరిజనులకు చెందిన భూములను కొందరు బయటి వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి, ఫెన్సింగ్‌లు వేస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమ గ్రామాన్ని డి.ఐ.జి గోపీనాథ్ జెట్టి దత్తత తీసుకున్నారని, ఆయన చొరవతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తోందని గ్రామస్తులు తెలిపారు. అయితే, ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు బయటి వ్యక్తులు కుట్రపూరితంగా తమ భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. రాత్రికి రాత్రే ఫెన్సింగ్‌లు వేసి భూములను స్వాధీనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలోనే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై గిరిజనులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.రెవెన్యూ మరియు మండల అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణలను అడ్డుకోవాలని .గిరిజన భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.తమ జీవనాధారమైన భూములను కాపాడి, తమకు న్యాయం చేయాలని గిరిజనులు వేడుకుంటున్నారు.విఆర్‌ఓ చంద్రశేఖర్ ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ భూములు స్థలాలు ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## డప్పు కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

**పలమనేరు మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న డప్పు కళాకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డి.వి. మునిరత్నం పేర్కొన్నారు. అందులో భాగంగా మంగళవారం పలమనేరు పట్టణంలో ఏ.ఐ బీఎస్పీ కార్యాలయం నందు గుర్రం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన డప్పు కళాకారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డి.వి. మునిరత్నం,మ మణి మాట్లాడుతూ....పూర్వికులు నుండి డప్పు కొట్టడం వృత్తిగా నమ్ముకుని దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న వృత్తిదారుల్లో డప్పు కళాకారులు కూడా ఉన్నారనే విషయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియకపోవడం బాధాకరమన్నారు.శుభ, అశుభకార్యాలకు పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లో ముందున్న వ్యక్తులు డప్పు కళాకారులేనని గుర్తు చేశారు. డప్పులు కొట్టే సందర్భంలో కార్యనిర్వాహకులు ఇచ్చే అరా కొర సొమ్ముతో జీవనం సాగించడం కష్టతరంగా మారిందని తెలిపారు. ప్రభుత్వ స్పందించి డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ప్రత్యేకమైన సంక్షేమం బోర్డు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రత్యేకమైన ప్రాధాన్యత నిరుపేద కుటుంబానికి రెండు ఎకరాలు భూమి ప్రమాద బీమా ఆరోగ్య భీమా రుసుము ప్రభుత్వం చెల్లించాలని కళాకారునికి డప్పు గజ్జె పెన్షన్ 6000 ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక. గౌరవ అధ్యక్షులు, గుర్రం సుబ్రహ్మణ్యం,అధ్యక్షులు టి.మునిరత్నం,కార్యదర్శి సోమశేఖర్,కోశాధికారి ఆంజప్ప, ఉపాధ్యక్షులు కృష్ణప్ప,సహాయ కార్యదర్శి నారాయణప్ప, లతోపాటుగురు స్వామి,రమణప్ప, రామ్మూర్తి, శ్రీనివాసులను కమిటీ మెంబర్ గా ఎన్నిక చేశారు.



# మార్చి 16 నుంచి పది పరీక్షలు

మొదటిపేజీ తరువాయి



ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 179 పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేశామని, పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను స్ట్రాంగ్ రూమ్ లకు తీసుకెళ్లేటప్పుడు పటిష్టమైన బందోబస్తు ఉండాలని తెలిపారు. పరీక్షా పేపర్ల తరలింపుపై జిల్లా స్థాయిలో సంబంధిత పోలీస్ అధికారులు, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు.

**పరీక్ష కేంద్రాల వద్ద 144తో పటిష్ట బందోబస్తు**

పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్‌నెట్, జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు, ఇతర ఉన్నతాధికారులతో సహా ఏ ఇతర సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగు దొడ్లు, లైట్లు, ఫ్యాన్‌లు, విద్యుత్ సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, వైద్యాధికారులు అందుబాటులో ఉండేలా చూసుకోవాల న్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు తగు విధంగా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, విద్యా శాఖ సహాయ కమిషనర్ బి సుధా, తిరుపతి మునిసిపల్ అడిషనల్ కమీషనర్ శారదా దేవి, డిపిఓ సుశీలా దేవి, డిఎమ్అండ్ హెచ్ఓ బాలకృష్ణ నాయక్, రవాణా శాఖ అధికారి మురళీమోహన్, ట్రెజరి అధికారి మృదుల, ఏపీఎస్ఆర్టీసీ సిటిఎం విశ్వనాథ్, విద్యుత్ శాఖ అధికారి, పోలీస్ శాఖ వారు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మానవునికి భౌగోళిక శాస్త్రం కీలకం:ఎస్పీ




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** మానవుని జీవితంలో భౌగోళిక శాస్త్రం కీలమని, ప్రతి వ్యక్తి దానిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయడు అన్నారు. మూడు రోజుల పాటు జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో భాగంగా మంగళవారం ఎస్వీయూ భౌగోళిక శాస్త్ర విభాగం గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ వర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీఎల్ సుబ్బారాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను ఎస్కే యూనివర్సిటీ భౌగోళిక శాస్త్ర పూర్వ విద్యార్థినని, ఆ శాస్త్రంపై ప్రతి వ్యక్తి పట్టు సాధించాలన్నారు. భౌగోళిక శాస్త్రం లేకుండా ఏ శాస్త్రం లేదని, మానవీయ శాస్త్రలతో జాగ్రఫీకి పరస్పర సంబంధం కలిగి ఉంటుందన్నారు. ఎస్వీయూ రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు భౌగోళిక శాస్త్రాన్ని కృత్రిమ మేధస్సుతో అనుసంధానం చేయాలని తన సందేశంలో కోరారు. అనంతరం వర్సిటీ డీన్ ప్రొఫెసర్ చంద్రాయుడు మాట్లాడుతూ ఎస్వీయూ 1972 భౌగోళిక శాస్త్ర విభాగం ఏర్పడిందని, ఈ సందర్భంగా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. అలాగే మాజీ ప్రొఫెసర్లు నాగభూషణం వాసుదేవ రెడ్డి కే కృష్ణయ్యలు తమ ప్రసంగాలలో తమ అధ్యయనలలో విభాగంతో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇదే విభాగంలో పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ వైవి రమణయ్య, ఎస్కేయూ ప్రొఫెసర్ సి రామచంద్రయ్య, సి ఎస్ ఎస్ రామచంద్రయ్య, ఎస్వీయూ ప్రొఫెసర్ జయచంద్ర రెడ్డి పాల్గొని తమ భావాలను మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. చివరగా నిర్వహణ కమిటీ పదవి విరమణ చేసిన ప్రొఫెసర్లను జ్ఞాపకతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి వార్తలు

# ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష



తిరుపతి జిల్లా. అడవుల సంపదను దోచుకునే వారికి చట్టపరమైన కఠిన శిక్షలు తప్పవు. ఎర్రచందనం అక్రమ రవాణాపై జిల్లా పోలీసులు సున్నితంగా గమనిస్తూ, కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై రాజీ లేకుండా వ్యవహరిస్తాము అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కేసు విచారణ, పర్యవేక్షణ మరియు కోర్టు లైజనింగ్‌లో సమర్థవంతంగా పని చేసిన డీఎస్పీ చంద్రగిరి బేతపూడి ప్రసాద్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ. అమరనారాయణ, అప్పటి ఎస్.ఐ పాకాల యు. వెంకటేశ్వరులు (దర్యాప్తు అధికారి), ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పాకాల ఎం. సుదర్శన ప్రసాద్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరినాథ్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ కె. కులశేఖర్ వారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాపై పోలీసుల చర్యలు మరింత కట్టుదిట్టం చేయడం జరిగిందని, ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగులకు శ్రీవారి దర్శనం కల్పించడమే ధ్యేయం



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, ఎండోమెంట్స్ శాఖ మంత్రి ఆనంరాం నారాయణ రెడ్డి,తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ శ్రీ బి.ఆర్. నాయుడుకు,టిటిడి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముద్దాడ రవిచంద్ర,అదనపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి,సీవీ ఎస్ఓ, టిటిడి కె.వి. మురళీ కృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లోకనాథం,ఎమ్మెల్సీ,గవర్నమెంట్ విప్ కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పొలిటికల్ చైర్‌పర్సన్ డా. కంచర్ల శ్రీకాంత్, కుప్పం–పలమనేరు––మదనపల్లె అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ డా.సురేష్ బాబు,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జ్, పి.ఎస్. మునిరత్నం, తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు వైద్యం శాంతారం,టిడిపి దివ్యాంగ విభాగం అధ్యక్షులు, కుప్పం నియోజకవర్గం జె.ఆర్. మురళిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా టిటిడి బోర్డు సభ్యులు వైద్యం శాంతారంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమల తిరుపతిలో దివ్యాంగ భక్తులకు శ్రీ వారి దర్శనం, గదుల ఏర్పాటు, లడ్డూ ప్రసాదం మరియు ఇతర అవసరమైన సౌకర్యాల కల్పనలో ఆయన అందించిన సహకారం అభినందనీయం అన్నారు. దివ్యాంగ భక్తులకు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య దర్శనం కల్పించడం తమ ట్రస్ట్ యొక్క ప్రధాన ధ్యేయం అన్నారు. సేవ, శ్రద్ధ, లోకహితం అనే విలువలను పాటిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించేందుకు ట్రస్ట్ పునరుద్ఘాటిస్తోంది అని పేర్కొన్నారు.

# జిల్లా కోర్టు నిర్మాణానికి భూమి పూజ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**తిరుపతి జిల్లా మూడవ అదనపు జడ్జి ఎం. గురునాథ్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడుతో కలిసి క్షేత్రస్థాయిలో సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లా కోర్టు సముదాయ నిర్మాణానికి సంబంధించి భూమి పూజ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం దామినేడు సమీపంలో మార్చి ఒకటవ తేదీన జిల్లా కోర్టు సముదాయ నిర్మాణానికి నిర్వహించనున్న భూమి పూజ కార్యక్రమం సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను తిరుపతి జిల్లా మూడవ అదనపు జడ్జి ఎం. గురునాథ్, జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తదితర అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్థల విస్తీర్ణం, రహదారి సౌకర్యం,



వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలు, విద్యుత్ తాగునీటి సదుపాయాలు వంటి అంశాలను అధికారులతో సమీక్షించారు. భూమి పూజ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసే గౌరవ చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర అతిథులు, న్యాయవాదులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో న్యాయ సేవలను మరింత బలోపేతం చేయడంలో ఈ కోర్టు సముదాయ నిర్మాణం కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, ఏఎస్పి రవి మనోహర్ ఆచారి, తుడా ఎస్ ఈ రవీంద్ర, డీఎస్పీలు , రెవెన్యూ,పోలీస్, ఆర్&బి, విద్యుత్ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై చీఫ్ సెక్రటరీ సమీక్ష



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్, మ్యుటేషన్, ఇతరులు, రిసర్వే, పీపీబి డిస్ట్రిబ్యూషన్ తదితర అంశాలపై చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి సి ఎల్ ఏ) చీఫ్ సెక్రటరీ జి.జయ లక్ష్మి కలసి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ , వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి వర్చువల్ గా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఆర్డీఓలు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# పంబలేరు వంతెన పూర్తికి నిధులు ఇవ్వండి



**గూడూరు, మేజర్‌న్యూస్** గూడూరులో అపరిష్కృతంగా ఉన్న ఆర్‌అండ్‌బి పనులు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం అసెంబ్లీ సమావేశం లో భాగంగా జీరో అవర్‌లో శాసన సభ్యులు మాట్లాడుతూ గూడూరు అభివృద్ధికి గతంలో 2017లో చంద్రబాబు నాయుడు చొరవతో 18 కోట్లతో పంబలేరు బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అయితే గత ప్రభుత్వం కాలాయాపన చేస్తూ 2024 బ్రిడ్జ్ ఒక్కటే పూర్తి చేసిందని ఇప్పటికీ పూర్తి కాలేదని తెలిపారు. బ్రిడ్జ్ కి ఇరువైపులా వాల్ ప్రొటెక్షన్, ఎక్సటెన్షన్ రోడ్లు వేస్తే బ్రిడ్జ్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి జనార్ధన్ రెడ్డి సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గూడూరు పర్యటన విచ్చేసినపుడు బ్రిడ్జ్‌ను పర్యవేక్షించి అధికారులను డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ అందించమని తెలిపారు. బ్రిడ్జ పూర్తి వివరాలు మంత్రికి అందించామని పేర్కొన్నారు. బ్రిడ్జ్ పనులు పూర్తి కావాలంటే 9 కోట్లు నిధులు అవసరమవుతున్నాయని ఆ నిధులు మంజూరు చేసి గూడూరు పట్టణం ప్రజల కలను నెరవేర్చాలని సభా ముఖంగా కోరుతున్నట్లు తెలిపారు. దశాబ్ద కాలంగా అసంపూర్తిగా మిగిలి పోయిన ఆర్ఓబి పైవంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరును తిరుపతి జిల్లాలో కలిపినందున ప్రజల ఆందోళన పరిగణలోకి తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ ఎన్నికల హామీలలో ఇచ్చిన విధంగా గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతూ చర్యలు తీసుకోవడంపై సభా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలతో జపాన్ సంస్థ ఒప్పందం




**కోట, మేజర్‌న్యూస్** కోట మండలం విద్యానగర్ లోని ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జపాన్ సంస్థ మెడిషన్ షా కార్పొరేషన్ సాంకేతిక పరి జ్ఞాన నైపుణ్య బదలాయింపు కొరకు అవగాహనా ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమానికి మెడిన్ షా కార్పోరేషన్ డైరెక్టర్ టకాయుకి శాఖో ఎండీ వకూయి శానో, ప్లాంట్ హెడ్, రమేష్ చంద్ర సింగ్, మరియు హెచ్ ఆర్ . భూమికా లెగా మరియు మెడిన్ షా ప్రతి నిధులు హాజరయినారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల డైరక్టర్ డా. వి. విజయ కుమార్ రెడ్డి మరియు మెడికాషా కంపనీ ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జపాన్ కంపనీ యొక్క నైపుణ్యాలపై ఇక్కడి ఇంజనీరింగ్ విద్యార్థులకు అవధాహన కల్పించేందుకు సంబందించిన ఒప్పంద పత్రాలను డైరెక్టర్ డా.వి. విజయకుమార్ రెడ్డి, కంపనీ డైరక్టర్ మరియు ఎండీ మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం .డి . నకుయిల శానో మాట్లాడుతూ గత సంవత్సరాలలో కంపెనీకి ఎంపికైన విద్యార్థులు చాలా చాకచక్యంగా నేర్చుకుని ఉద్యోగాలు చేస్తున్నారని అభినందించారు.

## విల్లింగ్ హార్ట్ ఇండియా సహకారంతో అక్కరపాక రమేష్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**- ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్, టౌన్ ప్రెసిడెంట్ ఆకుతోట రమేష్**



**తడ/సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ పరిధిలోని వట్రపాళెంలో మంగళవారం విల్లింగ్ హార్ట్ ఇండియా సహకారంతో అక్కరపాక రమేష్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. విల్లింగ్ హార్ట్ ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో 15 మంది డాక్టర్లు చే రోగులకు ఉచిత టెస్టులు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సుమారుగా 250 మంది రోగులు పాల్గొని ట్రస్ట్ ప్రెసిడెంట్ ప్రమీలమ్మ ఆధ్వర్యంలో వచ్చిన రోగులకు ఉచిత టెస్టులు చేసి రోగులకు కావలసిన మందులను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మారంరెడ్డి సుబ్బారెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించిన నేదురుమల్లి





**వాకాడు, మేజర్ న్యూస్** వాకాడు మండలం ముట్టెంబాక గ్రామానికి చెందిన మారంరెడ్డి శ్రీహరిరెడ్డి తండ్రి మారంరెడ్డి సుబ్బారెడ్డి సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మంగళవారం వారి ఇంటికి వెళ్లి మారంరెడ్డి సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం శ్రీహరిరెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట నెల్లూరు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నాయకులు పల్లంపర్తి లోక కళ్యాణ్ రెడ్డి, వైసీపీ కొడవలూరు భక్తవత్సల రెడ్డి, నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు సుధాకర్ నాయుడు,నెల్లూరు పెంచల రెడ్డి, దేవారెడ్డి నాగూర్ రెడ్డి, పరంధామ రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వాహనదారులకు సీఐ అవగాహన



**వాకాడు, మేజర్‌న్యూస్** మండలకేంద్రమైన వాకాడు బిసీ కాలనీలో మంగళవారం సీఐ హుస్సేనాభాష వాహన ప్రమాధాల వాటి నివారణ చర్యలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ వ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సరైన వాహన పత్రాలతోపాటు హెల్మెట్ ధరించాలన్నారు. ముఖ్యంగా మధ్యం సేవించి వాహనాలు నడపితే ఉపేక్షించబోమన్నారు. గ్రామాల్లో ఎక్కడైన గంజాయి అవ .మ్మకాలు జరిపినా, సేవించినా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రావ నాల్లో ప్రశాంత వాతావరణం కల్పించాలన్నదే తమ లక్ష్యమని సీఐ హుస్సేనాష అన్నారు. ఈయ న ఎస్సై నిఖిల్బాబు, సిబ్బంది ఉన్నారు.



## ఏపీ అసెంబ్లీ క్రీడా మహోత్సవాల్లో ఎమ్మెల్యేల క్రీడా స్ఫూర్తి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ క్రీడా మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ప్రజాప్రతినిధులు క్రీడా స్ఫూర్తికి నిదర్శనంగా ఈ మహోత్సవాలు నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సహచర ఎమ్మెల్యేలతో మైదానంలో క్రీడా పోటీలలో పాల్గొన్నారు. రాజకీయాల్లో నిరంతర పోరాటం, చర్చలు, విమర్శలు సహజమే అయినా.. క్రీడా వేదికపై మాత్రం అందరం రాజకీయ భేదాలను పక్కనబెట్టి కేవలం క్రీడాకారుల్లా పోటీపడుతున్నామని పేర్కొన్నారు. క్రీడలు పరస్పర అవగాహనను పెంపొందించడంతో పాటు స్నేహ భావాన్ని బలోపేతం చేస్తాయని, ప్రజాప్రతినిధులు ఆరోగ్యంగా ఉండడం ద్వారా ప్రజాసేవ మరింత సమర్థవంతంగా చేయగలరని అభిప్రాయపడ్డారు. ఈ క్రీడా మహోత్సవాలు ప్రజాప్రతినిధుల్లో ఐక్యతా భావం, క్రీడా స్ఫూర్తి, ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తున్నాయి.

## ఘనంగా శ్రీ శ్రీ రామక్కమ్మ ఆరాధన ఉత్సవం



పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు వాసుదేవ స్వామి

విజయపురం, **మేజర్‌న్యూస్** మండలంలోని కోసల నగరం మిట్టూరు గ్రామంలో శ్రీ శ్రీ రామక్కమ్మ ఆశ్రమం నందు మంగళవారం 46 వ ఆరాధాన ఉత్సవాలుఆశ్రమ నిర్వాహలు శ్రీ వాసుదేవ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్ర, తమిళనాడు కు చెందిన భక్తులు వేల సంఖ్యలో హాజరై అమ్మవారికి విశేష పూజలు అభిషేకాలు సమర్పించారు,.భక్తులకు ఉదయం నుంచి దర్శన ఏర్పాట్లు, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఓం రామక్కమ్మ జయ జయ రామక్కమ్మ నినాదాలతో భక్త బృందం భజనలు నిర్వహించారు. కోలాటం, చెక్కభజన, హరికథ, వీధినాటకం నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## నామినేటెడ్ పదవులు కొరకు బొజ్జల సుధీర్ రెడ్డి కృషి



పల్లా శ్రీనివాస్ తో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ ,** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ క్రీడా మహోత్సవాల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమస్యలపై దృష్టి సారించారు. తెలుగుదేశం పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడుతున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు, నామినేటెడ్ పదవులు కల్పించాలని పల్ల శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపై పల్ల శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ, పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## ఏఐసిటిఈ / డిఈఐఏ ల్యాబ్ పలమనేరు ప్రాంతానికి వరం లాంటిది



**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు లోని మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో గత 20వ తేదీ ప్రారంభించబడినఏ ఐ సి టి ఈ –ఐ డి ఈ ఏ కళాశాలలోని విద్యార్థులు అధ్యాపకుల కేకాక పలమనేరు పరిసర ప్రాంతాలలో ఉన్న పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇతర కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు ఉపయోగప డుతుందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు తెలిపారు.ఐ డిఈ ఏ ల్యాబ్ యొక్క ప్రధాన ఉద్దేశము కొత్త విషయాలను కనుకొనడము వినూత్నంగా ఆలోచించడము వివిధ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడము యువ వ్యవస్థాపకులను తయారు చేయడం ప్రాధాన్యమైనది.ఈ ఐ డి ఈ ఏ ల్యాబ్ నుఏ ఐ సి టి ఈ వారి విధులు కళాశాల యాజమాన్యం వారు సమకూర్చిన విధులు మొత్తం 90 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగింది. ఈ ల్యాబ్ ను వివిధ శిక్షణా కార్యక్రమాలకు వర్క్ షీప్ ను ఏర్పాటు చేయడానికి వినూత్న విషయాలను కనుగొన డానికి ఉపయోగపడవచ్చును.ఈ ఐ డి ఈ ఏ ల్యాబ్ ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్రబాబు, కళాశాల చైర్మన్ ఎం.ఆర్ సునీల్,డి ఆర్ డి ఓ చెన్నై కు చెందిన శాస్త్రవేత్త ఎన్ వెంకటరమణ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఆర్. శరవణన్, హెచ్ ఓ డి లు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కుప్పం అభివృద్ధిలో భాగంగా ఐమాక్స్ లైట్ ఏర్పాటు



కుప్పం, మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా కుప్పం పట్టణ అభివృద్ధి మరియు సుందరీకరణ కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, గవర్నమెంట్ విప్, ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం ఆదేశాల మేరకు పట్టణ సుందరీకరణ పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం ప్యాలెస్ సమీపంలోని కేజీఎన్ సర్కిల్ వద్ద సెంట్రల్ అట్రాక్షన్‌గా నిలిచే విధంగా ఆధునిక ఐమాక్స్ లైట్‌ను ఏర్పాటు చేశారు. ఈ లైట్ ఏర్పాటు వల్ల ఆ ప్రాంతం రాత్రి వేళల్లో ప్రత్యేక ఆకర్షణగా మారి పట్టణ సౌందర్యాన్ని మరింత పెంచుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, ఆర్టీసీ రమేష్, చంద్రశేఖర్, రాధా, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర బ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల ధర్నా



కుప్పం, మేజర్ న్యూస్: కుప్పంలో ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం ఎర్ర బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కుప్పం ఆర్టీసీ డిపో గేట్ వద్ద నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. కుప్పం డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.జి. ప్రసాద్, డిపో కార్యదర్శి ఇ. జయపాల్ నాయకత్వంలో కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టి తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గవర్నర్‌పేట డిపోను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని 129 డిపోలలో 12 డిపోల ఆర్టీసీ స్థలాలను 'పినాకిల్' అనే ప్రైవేట్ సంస్థకు ఇవ్వాలనే విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేట్ సంస్థల ద్వారా నడపాలనే ఆలోచనను మానుకొని, ఆర్టీసీ లేదా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్టీసీలో ఖాళీగా ఉన్న కండక్టర్, డ్రైవర్, మెకానిక్ పోస్టులను తక్షణమే రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యు. మొగిలీశ్వర్, సుబాన్, వై.వి. రమణ, ఖలీల్, బాలకృష్ణ, ఎల్లుస్వామి, రామచంద్ర, ఎం.సి. నాయక్, విజయ్ కుమార్, జె.ఎస్. నారాయణ, ముస్తఫా, ఉదయ్, శ్రావణ నాయక్, బి.జి. నాయక్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గంటల్లో విద్యార్థులను గుర్తించిన పోలీసులు

కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం పరిధిలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి స్కూల్ నుంచి వెళ్లిపోయిన ఇద్దరు విద్యార్థులను ఆరు గంటల్లో గుర్తించి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే, మహాత్మా జ్యోతిబా ఫూలే ఏపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్న మాదనపల్లి గ్రామానికి చెందిన లోహిత్ కుమార్ (14), 8వ తరగతి, నితిన్ (12), 6వ తరగతి విద్యార్థులు మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో పాఠశాల నుంచి వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఈ విషయంపై పాఠశాల హెడ్‌మాస్టర్ గుడుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే కేసు నమోదు చేశారు. కుప్పం డీఎస్పీ పార్థసారథి ఆధ్వర్యంలో కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై రాళ్లబుదుగురు నరేష్ మరియు పోలీసు సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల సమన్వయంతో చేసిన శోధనలో విద్యార్థులను సుమారు ఆరు గంటల్లో గుర్తించి సురక్షితంగా తిరిగి పాఠశాలకు తీసుకువచ్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వేగంగా స్పందించిన పోలీసుల చర్యలను స్థానికులు అభినందించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల నియమాలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.



# ఏఐటీయుసి రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయండి

## –రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ రవీంద్రనాథ్ పిలుపు



**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** ఏప్రిల్ 26 నుండి 29వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు తిరుపతిలో జరిగే ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రాష్ట్ర 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..భారతదేశంలో ఏర్పాటయిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని,అది ఏర్పడి 105 సంవత్సరాలు పూర్తి చేసుకుని 106వ సంవత్సరంలోకి అడుగుడిందని అన్నారు.105 సంవత్సరాల కాలంలో కార్మికుల హక్కుల సాధనలో చట్టాల రూపకల్పనలో కార్మికులకు రక్షణ కల్పించడంలో కనీస వేతనాల సాధన,8 గంటల పని విధానం అమలుపరచడం,ఉద్యోగ కార్మికులకు అండగా, ఉద్యోగ భద్రత కోసం,రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా, కార్మికులకు అండగా నిలిచి రాజీలేని పోరాటాల ద్వారా కార్మిక సమస్యలన్నింటిని పరిష్కరించడంలో అండగా ఉందన్నారు.అలాగే అంచలంచెలుగా ఎదిగి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను రాజీలేని పోరాటాలు సాగిస్తూ.. కార్మికుల తలలో నాలుకగా ఉంటున్న ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు తిరుపతి గడ్డపై జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు పరచి 4 లేబర్ కోడ్లను తీసుకురావడం బాధాకరమన్నారు.తద్వారా కార్మికుల 8 గంటల పని విధానం రద్దు అవుతుంది.సంఘం పెట్టుకునే హక్కులను,సమ్మె చేసే హక్కును కోల్పోతారు.కార్మిక వ్యతిరేక విధానాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో ఎవరూ చేయని సాహసం చేస్తూ లేబర్ కోడ్లు అమలు చేయడానికి శరవేగంగా పావులు కదపడం దారుణమన్నారు.గత నాలుగేళ్లుగా చేపట్టిన పోరాటాలు..తద్వారా వచ్చిన విజయాలను సమీక్షించుకుని రాబోవు కాలంలో నిర్వహించాల్సిన పోరాటాలకు కార్మిక వర్గాన్ని ఐక్యపరచి సమీకరించడానికి కావలసిన ప్రణాళికను ఈ 18వ రాష్ట్ర మహాసభల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ మహాసభలకు 500 మందికి పైగా కార్మిక నేతలు ప్రతినిధులుగా హాజరవుతారని ఆయన వివరించారు. కావున తిరుపతి జిల్లా కార్మిక వర్గం అలాగే ప్రజానీకం మేధావులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి కే.రాధాకృష్ణ,తిరుపతి నగర కార్యదర్శి ఎన్.డి రవి, గోవిందస్వామి, వైయస్.మణి, వెంకటేష్,ఏపీ బాల తదితరులు పాల్గొన్నారు.

# ఎంబీయూలో దారుణాలు అరికట్టాలి

**– విద్యార్థిని అనుమానస్పద మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి**
**– విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మోహన్ బాబు, మంచు విష్ణును తక్షణమే అరెస్టు చేయాలి**
**– మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి : విద్యార్థి సంఘాలు డిమాండ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు ఎంతో ఆశతో తమ బిడ్డలకు ఉన్నత భవిష్యత్తు అందించాలని ఉద్దేశంతో కష్టపడి వారిని చదివించి ప్రయోజకులను చేసి తమ కష్టాలను తీర్చే సమయంలో చేతికి అందించిన బిడ్డలను చిదిమేస్తూ వారి ప్రాణాలను హరిస్తు ముక్కుపచ్చలారని బిడ్డలను పొట్టన పెట్టుకున్నారని భువన తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన యాజమాన్యం స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివాదాస్పదలకు కేంద్ర బిందువుగా మారిన మోహన్ బాబు యూనివర్సిటీలో ఆగడాలను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. 17 లక్షలతో ఇన్ఫోసిస్ సంస్థలో ఉద్యోగం లభించడంతో మన కష్టాలు తీరుతాయి అన్న ఆశతో ఉన్న తండ్రి ఆశలను అడియాసలు చేయడంతో మార్చురీ వద్ద చేతికొచ్చిన బిడ్డ మృతి చెందడంతో మూతురాలు తండ్రి బోరును విలపించడం అత్యంత బాధాకరం. అయ్యా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సార్ ఇప్పటికైనా కళ్ళు తెరిచి మాలాంటి పేదవారి పురాణాలను బలిగొంటున్న ఇలాంటి వారిని కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వివాదాస్పదాలకు కేంద్ర బిందువుగా మారిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం అమాయకుల ప్రాణాలు పొట్టను పెట్టుకుంటుందని, ఎంపీయూలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న పుంగనూరు మండలం మంగళంకు చెందిన విద్యార్థిని భువన అనుమానస్పద మృతిపై సమగ్ర విచారణ చేపట్టి ఆమె మరణానికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మోహన్ బాబు యూనివర్సిటీ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, నల్సా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో



మంగళవారం రుయా మార్చురీ వద్ద మృతి చెందిన విద్యార్థికి న్యాయం చేయాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి మాట్లాడుతూ విద్యార్థిని అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు, మోహన్ బాబు యూనివర్సిటీ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఒకపక్క ఫీజులు దోపిడీలు, బస్సర్లు మాఫియా, కిడ్నాప్ లకు పాల్పడుతున్న మోహన్ బాబు యూనివర్సిటీ పై చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను వేధిస్తూ అధిక ఫీజులతో మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. దాదాపు నెల వ్యవధిలో నాలుగు ఆత్మహత్యలు జరిగాయని ఇంతవరకు ఆత్మహత్యకు పాల్పడిన కారణాలు బయటికి రాలేదన్నారు. మృతి చెందిన విద్యార్థిని భువన ఎంబీయూలో బీటెక్ ఫైనల్ ఇయర్ టాప్ ర్యాంకర్ గా నిలిచిందన్నారు. ఆమెకి ఇన్ఫోసిస్ లో కాలేజీ ప్లేస్మెంట్ ద్వారా ఉద్యోగం వచ్చిందని, కాలేజీ యాజమాన్యం ప్లేస్మెంట్లో ఉద్యోగం కావాలంటే యాజమాన్యం కు డబ్బులు చెల్లించాలని బెదిరించిన కారణంతోనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. యూనివర్సిటీలో ఇన్ని దారుణాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం తగదని హెచ్చరించారు, విద్యార్థులకు అండగా ఉంటానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనేకమంది విద్యార్థులు ప్రైవేటు యూనివర్సిటీల వలలో పడి సూసైడ్లు చేసుకుంటున్న స్పందించుకోవడం ఏమాత్రం తగదని మండిపడ్డారు. మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని విద్యార్థి సంఘ నాయకులు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి అనేకసార్లు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి చూడకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ వెంటపెట్టుకొని తిరుగుతున్నట్లు ఉందని మండపడ్డారు. వెంటనే విద్యార్థిని సమగ్ర విచారణ జరిపి, విద్యార్థిని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, మోహన్ బాబు యూనివర్సిటీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్ కుమార్, సి.ప్రవీణ్ కుమార్ ఎన్ ఎల్ ఎస్ ఎ వ్యవస్థాపకులు సుందర్ రాజు, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు హరికృష్ణ, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ నాయకులు మహేష్, పి డి ఎస్ యు నాయకులు పాల్గొన్నారు.